06ATP27_06ATP27.qxd 02-03-2026 PM 10:16 Page 1



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

**- 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు బహుమతుల ప్రధానం**




కార్యక్రమంలో మాట్లాడుతున్న హెడ్ కానిస్టేబుల్ సుంకన్న

**ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఉరవకొండ పోలీస్‌శాఖ కళాశాల



వక్తృత్వ పోటీలో మాట్లాడుతున్న విద్యార్థిని

మహిళా సాధికారత, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు 'మహిళల సమస్యల పరిష్కారంలో పోలీసుల పాత్ర', 'మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు-పరిష్కార మార్గాలు' అనే అంశాలపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పోటీలు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తానప్ప అధ్యక్షతన జరుగగా ఎస్ఐ పి.జనార్ధననాయుడు పర్యవేక్షణలో జరుగగా అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సుంకన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు చైతన్యవంతులు కావాలని, మహిళల రక్షణ చట్టాలపై పూర్తిగా అవగాహన పెంచుకోవాలన్నారు. మహిళలకు రక్షణగా పోలీస్‌శాఖ నిరంతరం పనిచేస్తుందని నిర్భయంగా కార్యకలాపాలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.చంద్రశేఖర్, అరవింద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎం.పరమేష్, అధ్యాపకులు డా॥కె.ఎం.రాజేష్, డా॥జి.అయ్యన్న, డా॥రాజశేఖర్, డా॥రమేష్‌బాబు, గాయత్రి, రామాంజినేయులు, ప్రశాంత్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేడు చంద్రగ్రహణం సందర్బంగా గవిసిద్దేశ్వరస్వామి ఆలయం మూసివేత

**- గవిమఠ సంస్థానం సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్**

**ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త**

చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం (నేడు) ప్రసిద్ధ గవిమఠ సంస్థానంలోని గవిసిద్దేశ్వరస్వామి ఆలయాన్ని మూసివేయడం జరుగుతుందని గవిమఠం దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమీషనర్, మేనేజర్ గంజి మల్లికార్జున ప్రసాద్ తెలిపారు. సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రాతః కాలంలో గవిసిద్దేశ్వరునికి ఆరాధన పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం 9 గంటలకు ఆలయాన్ని మూసివేయడం జరుగుతుందన్నారు. తిరిగి 4వ తేదీన బుధవారం ఉదయం ఆలయాన్ని శుద్ధి చేసి సంప్రోక్షణ నిర్వహించిన అనంతరం స్వామివారి దర్శనాన్ని పునః ప్రారంభించడం జరుగుతుందని ఈ విషయాన్ని గమనించి భక్తులు స్వామి వారి దర్శనానికి రావాలని కోరారు.

## విద్యుత్ షాక్‌తో బేల్దారి మృతి

**చెన్నేకొత్తపల్లి, మార్చి 2 ప్రభాతవార్త**



మృతి చెందిన రామాంజినేయులు

చెన్నే కొత్తపల్లి మండలం పల్లెన్నా గారిపల్లి గ్రామానికి చెందిన బేల్దారి రామాంజనేయులు(42) సోమవారం విద్యుత్ షాకుకు గురై మృతి చెందారు. వివరాల మేరకు.. మృతుడు సన్ ఆఫ్ లేట్ సుబ్బిరెడ్డి అను వ్యక్తి చెన్నేకొత్తపల్లి గ్రామంలో నూతన ఇంటి నిర్మాణంలో భాగంగా సిమెంటు కలపడం కోసం నీళ్ల అవసరం కావడంతో కరెంటు మోటార్ ద్వారా నీళ్ల వేయాలని కరెంటు మోటార్ స్విచ్ వేస్తూ ఉండగా, ప్రమాదవశాత్తు కరెంటు షాక్‌కు గురై మృతి చెందాడు. రామాంజనేయులు బేల్దారి పని చేసేవాడు. మృతునికి ఇద్దరు కొడుకులు, భార్య సరోజలు ఉన్నారు.

## వైభవోపేతంగా వీర ఓబమ్మ జాతర

**రామగిరి, మార్చి 2 ప్రభాతవార్త**



ప్రత్యేక అలంకరణలో వీర ఓబమ్మ అమ్మవారు



ఉట్లమాను ఎక్కడానికి పోటీ పడుతున్న యువకులు

మండలంలోని గరిమేకలపల్లి గ్రామంలో వీర ఓబమ్మదేవి జాతర అత్యంత వైభవంగా సోమవారం నిర్వహించారు. ఉదయం 7 గంటల నుంచి లక్ష్మినరసింహస్వామి, వీర ఓబమ్మదేవి, ఏడుగురు అక్కమ్మగార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లను, స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భక్తి శ్రద్దలతో దిబ్బాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కాయగోలు తిప్పే కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం 3 గంటల నుంచి ఉట్లపురుష కార్యక్రమాన్ని ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. సాయంత్రం స్వాములను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు వేలాదిగా తరలివచ్చి పాల్గొన్నారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ధర్మవరంటౌన్ , మార్చి 2 ప్రభాతవార్త**

పట్టణంలోని కొత్తపేట రాంనగర్‌లో గల 132/1 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లో మంగళవారం మరమత్తులుఉన్నందున విద్యుత్‌సరఫరాను నిలిపివేయను న్నట్టు విద్యుత్‌శాఖ ఏడీ లక్ష్మీనరసింహారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్‌సరఫరా నిలిపివేడయం జరుగుతుందన్నారు. కావున వినియోగదారు లు సహకరించాలని ఏడీకోరారు. అదేవిధంగా కొత్తపేటగల 132కెవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమత్తుల కారణంగా ధర్మవరం రూరల్ పరిదిలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని రూరల్ ఏఈ జానకీరామయ్య తెలిపారు. చిగిచెర్ల,పోతుకుంట,పోతులనాగేపల్లి,గొట్లూరు, ఓబుళనాయన పల్లి, రావులచెరువు గ్రామాలలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ తెలిపారు.

## కరువు మండలాల జాబితాలో అమరాపురం

**అమరాపురం మార్చి 2 ప్రభాతవార్త**

అమరాపురం మండలాన్ని ప్రభుత్వం కరువుమండలాలజాబితాలో ప్రకటిం చినట్లు సోమవారం ఎంపీడీవో రామారావు తెలిపారు. అందులో భాగంగా రామ్‌జిఉపాధిహామీ పథకంక్రింద ఉపాధిపనులుచేసే ఉపాధిహామీ శ్రామికుల కు 150రోజుల పనిదినాలను ప్రభుత్వంకల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఉపాధి హామీ కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులు

**జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**

**తొలి విడత లో 435 అక్రిడేషన్లు పంపిణీ**

**పుట్టపర్తి , మార్చి 2, ప్రభాతవార్త**

జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులు అని కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఉదయం పుట్టపర్తి కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 2026 27వ సంవత్సరానికి సంబంధించి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి అర్హత కలిగిన ప్రతి ఒక్క జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేయాలన్నారు. అక్రిడిటేషన్ కార్డులను జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులై ఉండి ఇంకనూ మిగిలిపోయి ఉన్న జర్నలిస్టులకు త్వరలోనే రెండవ దఫా కమిటీ సమావేశంలో మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీ ఆమోదం మేరకు పుట్టపర్తి జిల్లాలో తొలి విడతగా 435 అక్రిడిటేషన్ కార్డులను పంపిణీ చేయనున్నామని ఇన్‌ఛార్జ్ ఐ.అండ్. పీఆర్ డిపిఆర్ఓ , డిఎంఎసి మెంబర్ కన్వీనర్ రామసుబ్బయ్య తెలిపారు. మంజూరైన అక్రిడిటేషన్ కార్డులను జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో పని దినాలలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు చింతకాయల పుల్లయ్య ,వెంకట సుబ్బయ్య, సంతోష్ రెడ్డి, శ్రీనివాసులు , శివప్ప, శివ రామకృష్ణ, శివ కుమార్, చక్రపాణి , గోవర్ధన్ రెడ్డి,సాయి కుమార్, ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించండి-జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి(కలెక్టరేట్), మార్చి 2, ప్రభాతవార్త**



ప్రజల ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజలు అందించే అర్జీలను నిర్ణీత గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం మోర్య భరద్వాజ్, డిఆర్వో విజయసారధి, ఎస్డీసీ సూర్యనారాయణ రెడ్డి, ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ ఈ కార్యక్రమంలో మొత్తం 109 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## ప్రజా ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్, క్యూఆర్ కోడ్ ప్రారంభం

**జాయింట్ కలెక్టర్ యం.మోర్య భరద్వాజ్**

**పుట్టపర్తి,(కల్చరల్), మార్చి 02, ప్రభాతవార్త**

వినియోగదారుల హక్కులను కాపాడడం, కొరకు ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్, క్యూఆర్ కోడ్ ను ప్రారంభించినట్లు శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ తెలియజేశారు. నిత్యావసర వస్తువుల సరఫరాలో పారదర్శకత కోసం జిల్లా యంత్రాంగం కొత్త ఫిర్యాదుల వ్యవస్థను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఫిర్యాదు చేయాల్సిన నంబర్ 08555 288566 (టోల్ ఫ్రీ) లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా రేషన్ దుకాణాలు, దీపం పథకం క్రింద , గ్యాస్ సిలిండర్ డెలివరీ బాయ్ రసీదు కంటే ఎక్కువ డబ్బులు డిమాండ్ చేసినా. రేషన్ డీలర్ బరువు తక్కువగా ఇచ్చినా లేదా నిత్యావసర సరుకులు సరిగ్గా పంపిణీ చేయకపోయినా.సరుకుల నాణ్యత సరిగ్గా లేకపోయినా వెంటనే ఫిర్యాదు చేయవచ్చన్నారు. .తక్కువ పరిమాణంలో ఇంధనం పోసినా లేదా ఇంధన నాణ్యతపై అనుమానం ఉన్నా ఫిర్యాదు చేయవచ్చన్నారు. వినియోగదారులు ఫిల్టర్ పేపర్ పరీక్ష అడిగి తెలుసుకోవచ్చనీ, బంకుల్లో తాగునీరు, ఎయిర్ వంటి కనీస సౌకర్యాలు లేకపోయినా, సిబ్బంది ప్రవర్తన సరిగ్గా లేకపోయినా సమాచారం అందించవచ్చు.ప్రతి వినియోగదారుడు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని అక్రమాలను అరికట్టాలని జాయింట్ కలెక్టర్ కోరారు.

## కేసు దర్యాప్తులో ఉంది..ఆచూకి లభ్యం కాలేదన్న ఎస్ఐ



అదృశ్యమైన సుబ్బమ్మ, లక్ష్మి,రోహిణి ,రచన దృశ్యం

**రొళ్ల మార్చి2 (ప్రభాతవార్త)**

మండలంలో వేధింపులు తాళలేక ఇద్దరు బాలికలు, ఇద్దరు మహిళలు అదృశ్యమయ్యానా ఘటన పై అంచుకి లభ్యం కాలేదని రొళ్ల ఎస్ఐ గౌతమి తెలిపారు. రొళ్ల మండలం హెచ్ది వద్రహట్టిలో ఉంటున్న రామప్ప,సుబ్బమ్మ దంపతులకు నలుగురు సం తానం.రామప్ప ఇప్పటికే మృతి చెందారు.మూడో కుమార్తె లక్ష్మీ అదే గ్రామానికి (హెచ్లో హళ్లి వద్ర హట్టి) చెందిన వీరేషన్ను ఇష్టపడటంతో 13 ఏళ్ల క్రితం పెళ్లి చేశారు. అయితే ఏడాదిగా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చాయి.ఇదే విషయంపై రెండు మూడు సార్లు పెద్ద మనుషుల సమక్షంతో పాటు పోలీస్ స్టేషన్లో పంచాయతీలు చేసినా వీరేలో ఎలాంటి మార్పు రాలేదు. గత నెల 27న ఉదయం వీరేష్ భార్య లక్ష్మీతో గొడవ పడ్డారు. ఇంట్లోనే ఉంటే నీఅంతు చూస్తానని ఆమెను భర్త బెదిరించాడు. వీటినన్నింటిని గమనించిన తల్లి సుబ్బమ్మ కుమార్తె లక్ష్మీతో పాటు మనవరాళ్లు రోహిణి, రచనలతో గత నెల 27న రాత్రి ఇంట్లో మనవరాళ్లతో కలిసి ఉన్న తల్లీకూతుళ్లు సుబ్బమ్మ, లక్ష్మీ నుంచి అదృశ్యమయ్యారు. గత నాలుగు రోజులుగా అన్నిచోట్లా గాలించినా ప్రయోజనం లేకపోయింది. దీంతో సుబ్బమ్మ పెద్ద కుమార్తె పార్వతి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గౌతమి తెలిపారు.ఇదే ఘటనపై ఎస్ఐ గౌతమిను వివరణ కోరగా దర్యాప్తుల్లో ఎలాంటి అంచుకి లభ్యం కాలేదు అన్నారు త్వరలోనే గుర్తిస్తామని వివరించారు.

## రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా మోహన్‌రెడ్డి నియామకం

**గుత్తి, మార్చి 2 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రచార కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా బసినేపల్లి గ్రామానికి చెందిన మోహన్‌రెడ్డిని నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు వెంగల్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆయనను బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణ తదితరులు అభినందించారు.

మోహన్‌రెడ్డి (ఫైల్‌ఫోటో)

## అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోండి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్

**పుట్టపర్తి, మార్చి 02 ప్రభాతవార్త**



ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

ప్రజా సమస్యల పరిష్కారం అనేది ప్రాధాన్యతా అంశమని, ప్రజల నుండి స్వీకరించే అర్జీలను సత్వరంగా పరిష్కరించేందుకు అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ పోలీసు అధికారులకు సూచించారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా ప్రజల నుండి 105 అర్జీలు స్వీకరించారు. ప్రజల వినతులను పరిశీలించిన ఎస్పీ, సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్ ద్వారా మాట్లాడి, తక్షణమే సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీచేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల సమస్యలపై పోలీసు అధికారులు చొరవ చూపి సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పిర్యాదును స్వీకరించి, న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు ముఖ్యంగా వికలాంగులు, వృద్ధుల ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ ప్రజా సమస్యల కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అంకిత సురాన,, సిఐబొజ్జప్ప, లీగల్‌అడ్వైజర్ సాయినాథ్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వేలకు అందించిన సేవలకు కృతజ్ఞతలు... డిఆర్ఎం గుప్తా

**గుంతకల్ రైల్వే మార్చి 02: ప్రభాత వార్త**



రిటైడ్ రైల్వే సభ్యులకు సెటిల్‌మెంట్ పత్రాలను అందజేస్తున్న దృశ్యం

గుంతకల్ రైల్వే డివిజన్ లో కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన పది మంది రిటైర్డ్ ఉద్యోగులకు మరియు ఐదు మంది ఉద్యోగుల కుటుంబ సభ్యులకు సెటిల్‌మెంట్ పత్రాలను అందజేసిన గుంతకల్ రైల్వే డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా. రిటైడ్ ఉద్యోగులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా తీసుకుని సమతుల్య జీవనశైలిని పాటించాలని సూచించారు. తమ పొదుపులను జాగ్రత్తగా నిర్వహించి, విశ్వసనీయ ప్రభుత్వ పథకాలలో మాత్రమే పెట్టుబడి పెట్టాలని సలహా ఇచ్చారు. రైల్వేలకు వారు అందించిన అంకితభావ సేవలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆరోగ్యకరమైన మరియు సంతృప్తికరమైన రిటైర్డ్ జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిఎఫ్ఎం సందీప్ మరియు డిపిఓ ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సత్యసాయి సేవలో తరుగు వంశీయులు

**బుక్కపట్నం, మార్చి 02, ప్రభాతవార్త**



సత్యసాయి భజనలు ఆలపిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని తరుగువాండ్లపల్లి గ్రామానికి చెందిన తరుగు వంశీయులు సత్యసాయి సేవలో పాల్గొన్నారు. ప్రతినెల సత్యసాయి బాబా మొబైల్ మెడికల్ క్యాంపు వైద్య సేవలు అందిస్తున్న విషయం విధితమే. ఈ క్రమంలో సోమవారం చంద్రాయునిపల్లి గ్రామంలో నిర్వహించిన మెడికల్ క్యాంపు నందు రిటైర్డ్ ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి భగవాన్ సత్యసాయి స్ఫూర్తితో రోగులకు భోజన వసతులు కల్పించడంతోపాటు ప్రత్యేక భజన బృందంతో సత్య సాయి భజన ఆలపించారు. రెండవ తేదీ సోమవారం సత్యసాయి భజన చేసిన అనంతరం భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఆయన సేవకు ముగ్ధులైన యువకులు ఉచితంగా సేవ చేయడానికి ముందుకు వచ్చారు. 2026 సంవత్సరం నుండి ప్రతినెల సత్యసాయి మొబైల్ క్యాంప్ వైద్య సేవలు సమయంలో దాదాపు 500ల మందికి భోజన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడంతో పాటు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మరికొందరు భోజన వసతులు కల్పించడానికి ముందుకు వస్తున్నారు. ఏ నెలలో దాతలు ఉండరో ఆ నెలలో కృష్ణారెడ్డి మన సొంత ఖర్చులతో భోజన వసతులు తెలియజేశారు. ఈ దైవ కార్యక్రమంలో తరుగువాండ్లపల్లి, చంద్రాయునిపల్లి గ్రామస్తులతో పాటు పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మెళవాయి గ్రామంలో త్రాగు నీటి సమస్య ను తీర్చిన తేదేపా



త్రాగునీటి కోసం బోరును ఏర్పాటు చేసిన దృశ్యం

**మడకశిర మార్చి 02 ప్రభాతవార్త:**

మడకశిర శాసనసభ్యులు ఎంఎస్‌రాజు ,మాజీ శాసన మండలి సభ్యులు గుండు మల తిప్పేస్వామిల ఆదేశాలమేరకు మండల పరిధిలోని మెలవాయి గ్రామంలో త్రాగునీటిసమస్య ఎక్కువ ఉన్నందున కొత్తబోరు, కొత్త మోటారు పంపు సెట్ బిగించి, కొత్తగా పైపు లైన్ వెయ్యించి త్రాగు నీటి సమస్య ను పరిష్కారం చేసినందుకు శాసన సభ్యులు, మాజీ శాసన మండలి సభ్యులకు మెళవాయి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ, మాజీ సర్పంచ్ నారాయణగౌడ్, సర్పంచ్‌రంగనాథ్, బీజేపీ నాయకులురాందాస్‌రావు తెలుగుదేశంపార్టీనాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్ల విక్రయాలపై అధికారుల దాడులు

**గుంతకల్లు, మార్చి 2 ప్రభాతవార్త**



ప్లాస్టిక్ కవర్లను పరిశీలిస్తున్న డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి

పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న పలు దుకాణాలు, హోటళ్లపై సోమవారం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు హోటళ్లలోని రిఫ్రిజిరేటర్లను సీజ్ చేసినట్లు తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రజారోగ్యం దృష్ట్యా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను విక్రయించరాదన్నారు. విక్రయాలు ఆపకపోతే కేసులు నమోదు చేసి దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రజలు గుడ్డ బట్ట సంచులను వినియోగించాలని ఆయన కోరారు.

## వైసీపీ నుండి టిడిపిలోకి 25 కుటుంబాల చేరిక



మంత్రి సవిత సమక్షంలో 25 కుటుంబాలు వైసీపీ నుండి టిడిపిలోకి చేరిన దృశ్యం

**సోమందేపల్లి మార్చి 2 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై నియోజకవర్గ సోమందేపల్లి మండలం నాగినాయన చెరువు గ్రామపంచాయతీ బుస్సయ్యగారి పల్లి గ్రామానికి చెందిన 25 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పారదర్శక పాలన అందిస్తోందన్నారు. ముఖ్యంగా పెనుకొండ నియోజకవర్గంలో జరుగుతున్న రహదారులు, , వసతిగృహాలు, తాగునీరు, విద్యుత్ వంటి అభివృద్ధి పనులు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతు న్నాయని పేర్కొన్నారు.వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమైందని, ప్రజల ఆశలు నెరవేరలేదని భావించిన వైసిపినాయకులు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీలోచేరుతున్నారని తెలిపారు. తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు.చేరిన కుటుంబాలు మాట్లాడుతూ, మంత్రి సవితమ్మ నాయకత్వంలో పెనుకొండ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్దేశించిన సమయానికి నాణ్యతగా రోడ్ల నిర్మాణం జరగాలి

**- సీసీ రోడ్ల పరిశీలనలో ఎమ్మెల్యే సునీత**



రోడ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**రామగిరి, మార్చి 2 ప్రభాతవార్త**

నిర్దేశించిన సమయానికి నాణ్యతగా రోడ్ల నిర్మాణం జరగాలని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. రామగిరి మండలం నసనకోట గ్రామంలో రూ.55లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లను ఆమె పరిశీలించారు. రోడ్లు నాణ్యతగా నిర్మిస్తున్నారా లేదా అన్నది ఆరా తీశారు. ఇంకా మండల పరిధిలో ఎక్కడెక్కడ రోడ్లు అవసరం అన్నది అధికారులు, టీడీపీ నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులన్నీ వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా పనుల్లో ఆలస్యం ఉండకూడదన్నారు. కొత్త రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి నిధులు మంజూరవుతాయని.. మండల పరిధిలో పలు చోట్ల జరగాల్సిన అభివృద్ధి పనుల గురించి కూడా సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ 20నెలల్లోనే అభివృద్ధి పనులు మండలంలో జరిగాయని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## సేవ్ ఆర్డీటీ పేరుతో 9న ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**- విలేఖరుల సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**- సంఘీభావం తెలిపిన సీపీఐ, సీపీఎం, ప్రజా సంఘాలు**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ, సీపీఐ, సీపీఎం, ప్రజాసంఘాల నాయకులు

**ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త**

సేవ్ ఆర్డీటీ పేరుతో ఈనెల 9వ తేదీన ఉరవకొండ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించతలపెట్టిన ధర్నా కార్యక్రమానికి ఆర్డీటీ సంస్థతో లబ్దిపొందిన ఉరవకొండ నియోజకవర్గంలోని అన్నివర్గాల ప్రజలు తరలిరావాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.బసవరాజు, కౌడికి గోవిందు, డిష్ సురేష్, మల్లెల జగదీష్, ఎర్రిస్వామి, కమ్మటి రామాంజినేయులు తదితరులు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహం ఆవరణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు సీపీఐ, సీపీఎం, ప్రజా సంఘాల నాయకులతో కలిసి మాట్లాడారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో జరిగే ధర్నాలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పాల్గొంటారన్నారు. అన్నివర్గాల ప్రజలకు ఉపయోగపడుతున్న ఆర్డీటీ స ంస్థ ఇక్కడి నుండి తరలిపోతే విద్య, వైద్యం, సేద్యం పేదలకు దూరమవుతుందన్నారు. ఆర్డీటీను రక్షించుకోకపోతే మన ప్రాంతం చాలా నష్టపోవడంతోపాటు వలసలు పెరిగిపోయి బతులకు గ్యారంటీ లేకుండా పోతుందన్నారు. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అందరూ ధర్నా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదరి ్శ చెన్నరాయుడు, సీపీఎం ప్రాంతీయ కార్యదరి ్శ రంగారెడ్డి, వైఎస్సార్ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు సాకే పురుషోత్తం, వైఎస్సార్‌సీపీ నాయకులు చిన్న భీమా, ఎంఆర్‌పీఎస్ నాయకులు మధుప్రకాష్, రాము, కౌలు రైతు సంఘం నాయకులు వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సత్య సాయి గిరిప్రదక్షిణ



సత్యసాయి రథాన్ని లాగుతున్న భక్తులు

**పుట్టపర్తి రూరల్ మార్చి 02 ప్రభాతవార్త :**

పుట్టపర్తి పురవీధులలో శ్రీ సత్యసాయి గిరిప్రదక్షిణ వైభవంగా జరిగింది. ప్రతి పౌర్ణమికి ఆనవాయితీగా నిర్వహిస్తున్న శ్రీ సత్యసాయి గిరిప్రదక్షిణ 7 కిలోమీటర్ల పాటు నిర్వహించారు. సోమవారం సాయంత్రం గణేష్ గేటు నుండిప్రారంభమై గోకులం,గణేష్‌సర్కిల్, పెట్రోల్‌బంక్,చింతతోపు ,గోవింద పేట, శివాలయం ,గోపురంరోడ్డుమీదుగా ఈకార్యక్రమంజరిగింది. గిరిప్రదక్షి ణపురస్కరించుకొని సత్యసాయి చిత్రపటాన్ని ప్రత్యేకతలో ఉంచి రంగురంగు పుష్పాలతో సుందరంగా అలంకరించారు. సత్యసాయి గీతాలు ఆలపిస్తూ ఉండడంతో సాయినామస్మరణతో పుట్టపర్తి పురవీధులు మారుమ్రోగాయి. ఈ కార్యక్రమంలో వందలాది మంది దేశ విదేశీ భక్తుల పాల్గొన్నారు.

## డ్రైవింగ్‌తో మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

**-2 వేల మందికి స్కూటీ డ్రైవింగ్ నేర్పించిన హెచ్ఆర్ఏజే సభ్యురాలు లక్ష్మీ**



కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

**తాడిపత్రిటౌన్, మార్చి 2 ప్రభాతవార్త**

తాడిపత్రిలో మహిళా సాధికారతకు నూతన దిశగా నిలిచిన హెచ్ఆర్ఏజే సభ్యురాలు చిప్పల లక్ష్మీ 2 వేల మంది మహిళలకు స్కూటీ డ్రైవింగ్ నేర్పించి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా ఆమె సేవలను పురస్కరించుకొని ఘనంగా సత్కార కార్యక్రమం నిర్వహించారు. తాడిపత్రి, పరిసర గ్రామాల నుండి లక్ష్మీ వద్ద స్కూటీ డ్రైవింగ్ నేర్చుకున్న మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఆమెను సత్కరించారు. ఒక్క మహిళతో ప్రారంభమైన ఈ ప్రయాణం, క్రమంగా విస్తరిస్తూ రెండు వేల మందికి చేరుకోవడం విశేషం. మహిళలు డ్రైవింగ్ నేర్చుకోవడం ద్వారా స్వయంప్రతిపత్తి సాధించడమే కాకుండా, తమ కుటుంబ అవసరాలను స్వయంగా నిర్వహించుకునే స్థాయికి చేరుకుంటారన్నారు. ఉద్యోగాలు, వ్యాపారాలు, అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లడం వంటి అవసరాల్లో డ్రైవింగ్ ఎంతో ఉపయోగపడుతోందని పలువురు మహిళలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ మహిళలు స్వయం ఆధారంగా నిలబడాలి అనే ఉద్దేశ్యంతోనే ఈ ప్రయాణం ప్రారంభించానన్నారు. 2 వేల మందికి డ్రైవింగ్ నేర్పించడం గర్వకారణంగా వుందన్నారు. డ్రైవింగ్ నేర్చుకున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్సు తీసుకోవాలి, హెల్మెట్ ధరించాలి, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కాకర్ల సరస్వతి, రాష్ట్ర అదనపు కార్యదర్శి భూమా నాగరాగిణి, రాష్ట్ర కన్వీనర్ గుత్తా భాస్కరనాయుడు, అడ్వకేట్ ఫరీదా, శ్రీకాంత్, తులసమ్మ, పద్మజ, విజయ తదితరులు హాజరై లక్ష్మీని అభినందించారు. మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో, స్వయం ఉపాధి అవకాశాలు పెంచడంలో లక్ష్మీ చేసిన సేవలు ఆదర్శనీయమని పలువురు కొనియాడారు.

## అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని ధర్నా



వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

**తాడిపత్రిటౌన్, మార్చి 2 ప్రభాతవార్త**

అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి. రంగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్, మండల కార్యదర్శి నాగరంగయ్య ఏఐటియుసి అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు జ్యోతిలత, నాగేశ్వరమ్మ, శంకరమ్మ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని, హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడెన్స్ రూపొందించి అమలు చేయాలని, వేసవికాలంలో మే నెల అంతా సెలవులు ఇవ్వాలని, ఫ్రీ స్కూల్ బలోపేతం చేయాలని, ఫ్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడి సమస్యలు పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం సిఎస్‌డిటి మల్లేష్‌ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నాగేంద్ర, అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఈశ్వరమ్మ, రాజేశ్వరి, జైనాభి, మల్లేశ్వరి, అలివేలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విశేష అలంకరణలో బుగ్గరామలింగేశ్వరుడు

**తాడిపత్రిటౌన్, మార్చి 2 ప్రభాతవార్త**



పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన బుగ్గరామలింగేశ్వర స్వామికి సోమవారం విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు మహేష్ శర్మ, రవిశర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో పాటు పట్టు వస్త్రంతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా రాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, సిబ్బంది విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు నీటి తొట్టెలు, గడ్డి కేంద్రాలు ఏర్పాటు చేయాలని వైసిపి వినతి



ఎంపిడిఒకు వినతిపత్రం అందచేస్తున్న వైసిపి నాయకులు, కార్యకర్తలు

**తనకల్లు, మార్చి 2 ప్రభాతవార్త**

తనకల్లు మండల వ్యాప్తంగా కరువు పరిస్థితుల దృష్ట్యా పశువులకు గడ్డి కేంద్రాలు మరియు నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని కోరుతూ వైసిపి నాయకులు, కార్యకర్తలు సోమవారం ఎంపిడిఒకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా తనకల్లు మండల కన్వీనర్ మబ్బు అశోక్‌వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తనకల్లు మండలంలో వర్షాభావ పరిస్థితుల వలన రైతులు సాగుచేసిన పంటలు చేతికి రాకపోగా పెట్టుబడితో సహా నష్టం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం వ్యవసాయంలో నష్టపోవడం జరుగుతున్న సందర్భంగా వలసలు ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తనకల్లు మండలాన్ని తీవ్ర కరువు మండలంగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మండల వ్యాప్తంగా పశువులకు కనీసం గడ్డి నీటి వసతి లేక పశువులను అమ్ముకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే తనకల్లు మండలంలో పశువుల కోసం గడ్డి కేంద్రాలు నీటి రొట్టెలు ఏర్పాటు చేయకపోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అశోక్‌వర్ధన్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తనకల్లు మండల వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు దేశాయ్ సంజీవరెడ్డి, రమణారెడ్డి, బిసి నాయకులు భానుప్రతాప్, పోరెడ్డి హరినాథ్‌రెడ్డి, నరేంద్ర, సూర్యనారాయణ, మ్యాక్సీ శివ, వార్డ్ మెంబర్ బాబ్జాన్, మాజీ సర్పంచు శంకర, నరసింహులు, చంద్ర, కుమార్, అమీర్, సానేవారిపల్లి రమణ, వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నిర్ధారణకు అయ్యే ఖర్చు మేమే భరిస్తాం

**-మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి**



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం





కార్యక్రమంలో మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, మార్చి 2 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని పాత వక్ఫ్‌బోర్డు కార్యాలయం సమీపంలోని జెసిఎన్ఆర్ఎం షాదీఖానాలో సోమవారం మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురంకు చెందిన కిమ్స్ సవేరా ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి తాడిపత్రి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్లు, కిమ్స్ సవేరా ఆసుపత్రి వైద్యులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తాడిపత్రి ప్రాంతంలో క్యాన్సర్ వ్యాధితో చాలా మంది బాధపడుతున్నారని సమాచారం రావడంతో కొంత మంది వైద్యపరీక్షలు చేయించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని వారి కోసం ఈ వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్యాన్సర్‌కు భయపడాల్సిన అవసరం లేదని అత్యాధునిక వైద్యం ద్వారా నయం చేసుకునే అవకాశం వుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్యాన్సర్ వ్యాధిని ఆరోగ్యశ్రీ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు వైద్యఖర్చుల కోసం ఆర్థిక సహాయం కూడా అందచేస్తుందన్నారు. వైద్యశిబిరానికి దాదాపు 200 మంది హాజరయ్యారు. వారిలో 50 నుండి 60 మందికి క్యాన్సర్ లక్షణాలు వున్నాయని వైద్యులు ప్రాథమికంగా నిర్ధారించారు. వారందరికి క్యాన్సర్ నిర్ధారణ (బయాప్సి టెస్ట్) పరీక్షకు ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున ఖర్చు అవుతుందని ఆ ఖర్చును తానే భరిస్తానని జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు విష్ణుప్రియాంక, మధుమాధవరెడ్డి, పూర్వి, ఆదిశేషు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తాడిపత్రి డాక్టర్లు థామస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పప్పుశనగ, కందులు కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తాడిపత్రిటౌన్, మార్చి 2 ప్రభాతవార్త**



కందులు కొనుగోలు చేస్తున్న దృశ్యం

మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో తాడిపత్రి మార్కెట్ యార్డులో సోమవారం పప్పుశనగ, కందుల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ భూమా నాగరాగిణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఈ పంట ఆధారంగా కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. అంతే కాకుండా కందులను ఎకరాకు 4 క్వింటాళ్లు మరియు పప్పుశనగ ఎకరాకు 10 క్వింటాళ్ల వరకు రైతు నుండి స్వీకరించడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మండల వ్యవసాయాధికారి ఆంజనేయులు, పిఎసిఎస్ యర్రగుంటపల్లి చైర్మన్ జయరాంరెడ్డి, సీఈఓ రామనారాయణరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**పుట్లూరు, మార్చి 2 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 124 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు, మూల వెంకటసుబ్బయ్య, భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ ఎక్స్ కో కన్వీనర్ కుందా శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## క్రాకర్స్ షాపుల తనిఖీ

**తాడిపత్రిఅర్బన్, మార్చి 2 ప్రభాతవార్త**



క్రాకర్స్ షాపును తనిఖీ చేస్తున్న దృశ్యం

తాడిపత్రి పట్టణ సమీపంలోని యల్లనూరు రోడ్డు, కడప రోడ్డులో నిర్వహిస్తున్న క్రాకర్స్ షాపు గోడౌన్లను తాడిపత్రిరూరల్ ఎస్ఐ ధరణిబాబు, ఫైర్ ఆఫీసర్ కలిసి సోమవారం తనిఖీ చేశారు. ఆయా షాపుల్లో ఫైర్ ఎక్యుప్‌మెంట్స్ సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అని పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆయా షాపుల్లో భద్రతా చర్యలు అమలులో వున్నాయా లేదా వాటిని ఎలా నిర్వహిస్తున్నారు అన్న దానిపై షాపుల యజమానులను అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని షాపుల యజమానులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ఫైర్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**- డీఎస్పీ విజయ్ కుమార్**



పోలీసులు, ప్రజలు అంబేద్కర్ సర్కిల్లో మానవహారం

**ఓబుళదేవరచెరువు, మార్చి 2, ప్రభాతవార్త**

ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్లు ధరించి ప్రయాణించాలని పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ సూచించారు. జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం ద్విచక్ర వాహనదారులకు ఒడిసి పోలీసుల ఆధ్వర్యంలో హెల్మెట్ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పి విజయకుమార్, నల్లమడ సిఐ శ్రీనివాసులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్లో మానవహారంగా ఏర్పడి రోడ్డు ప్రమాదాలు వాటిని నివారణ చేపట్టే చర్యలు పై తెలియజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ విజయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులకు హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మల్లికార్జునరెడ్డి పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు

## రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయండి

**- కరపత్రాల విడుదలలో అత్తార్ మహబూబ్‌బాషా పిలుపు**



సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ అగ్రిగోల్డ్ అధ్యక్షులు హాజీ అత్తార్ మహబూబ్ బాషా

**కదిరి, మార్చి 2 ప్రభాతవార్త**

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని నేటి నుంచి ఈ నెల 5 వరకు విజయవాడలో జరిగే రిలే నిరాహార దీక్షల్లోప్రతి అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొని జయప్రదం చేయాలని కదిరి నియోజకవర్గ అగ్రిగోల్డ్ బాధితుల అధ్యక్షులు హాజీ అత్తార్‌మహబూబ్‌బాషా పిలుపునిచ్చారు. రిలేనిరాహార దీక్షకు సంబంధించి కరపత్రాలను డివిజన్ బాధితులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దాదాపు 11 సంవత్సరాల నుంచి అగ్రిగోల్డ్ బాధితులుఎదుర్కొంటున్న సమస్యలను ఏ ప్రభుత్వం వచ్చినా పరిష్కరించ లేదన్నారు. ప్రభుత్వం స్పందించే వరకు రిలే నిరాహార దీక్షలు చేపడుతామన్నారు. అగ్రిగోల్డ్ కేసులు సత్వర పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం ప్రత్యేక ఫాస్ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని, అగ్రిగోల్డ్ యాజమాన్యపు కుటుంబ సభ్యుల పేరిట, బినామీల పేరిట ఉన్న వేల కోట్ల ఆస్తులను అటాచ్‌మెంట్ చేసుకుని ప్రభుత్వమే విక్రయించి డిపాజిట్ దారులకు చెల్లింపులు చేయాలని, డబ్బులు కట్టిన కష్టమర్ల ఆర్థిక ఒత్తిడిలతో ప్రతిరోజు ఎక్కడో ఒక చోట ఆత్మహత్యకు పాల్పడుతున్నారని, అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణమే డిపాజిట్లు ఇప్పించాలని కోరుతూ విజయవాడ ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉత్తన్న, కోశాధికారి ఆనంద్‌బాబు, సభ్యులు రమేష్, శ్రీరాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి లియాఖతలి పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించిన బాగేపల్లి చలపతి



సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న బాగేపల్లి చలపతి

**తనకల్లు, మార్చి 2 ప్రభాతవార్త**

తనకల్లు మండల పరిధిలోని కోటపల్లి పంచాయతీలోని గుట్టమీద తండా నుండి ఏనుగుండు తండా వరకు ఏర్పాటు చేయనున్న సిమెంట్ రోడ్డు పనులను సోమవారం టిడిపి మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బాగేపల్లి చలపతి ప్రారంభించారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంటప్రసాద్ ఆదేశాల మేరకు బాగేపల్లి చలపతి ఆధ్వర్యంలో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాగేపల్లి చలపతి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రోడ్లు వేసిన పాపాన పోలేదని గత ప్రభుత్వ పని తీరుపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. అభివృద్ధి అంటే తెలుగుదేశం, తెలుగుదేశం అంటే అభివృద్ధి అన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నియోజకవర్గం అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తూ, నిరంతరం పేదల సేవకు కృషి చేస్తున్నారన్నారు. రోడ్డు పనులు ప్రారంభించడం పట్ల తాండ ప్రజలు ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యేకు, టిడిపి నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తండా ప్రజలు పాల్గొన్నారు.

## నేను సురక్షితంగా ఉన్నాను..

**ఎవరూ ఆందోళన చెందవద్దు: ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి**

**బళ్లారి,మార్చి 02 ప్రభాతవార్త**





యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో చిక్కుకుపోయానని వస్తున్న వార్తలపై బళ్లారి నగర ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి స్పందించారు.తాను కుటుంబ సభ్యులతో కలిసి యూఏఈలో సురక్షితంగా ఉన్నానని,ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ఇరాన్, ఇజ్రాయెల్ మరియు అమెరికా దేశాల మధ్య కొనసాగుతున్న దాడుల నేపథ్యంలో ఇరాన్ తన వాయు మార్గాన్ని తాత్కాలికంగా మూసివేయడంతో విమాన సర్వీసులు రద్దు అయ్యాయని తెలిపారు.ఈ కారణంగా భారత్‌కు తిరిగి రావడంలో ఆలస్యం జరుగుతోందని పేర్కొన్నారు. అయితే త్వరలోనే విమాన సర్వీసులు పునఃప్రారంభమవుతాయని సమాచారం అందిందని, వెంటనే దేశానికి చేరుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ విషయమై స్వయంగా ఒక వీడియో విడుదల చేసిన ఎమ్మెల్యే, బళ్లారి నగరానికి చెందిన సుమారు 35 మంది యూఏఈకి పర్యటనకు వచ్చారని తెలిపారు.వారు కూడా తనతో నిరంతరం సంప్రదింపులో ఉన్నారని చెప్పారు.ఆ పర్యాటకుల పేర్ల జాబితాను భారత రాయబారి కార్యాలయానికి పంపించామని,తమ కార్యాలయ సిబ్బందిని పంపించి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు.అందరూ సురక్షితంగా ఉన్నారని, త్వరలోనే భారత్‌కు తిరిగి వస్తామని వీడియో ద్వారా కార్యకర్తలకు భరత్ రెడ్డి అభిమానులు ఎవరు ఏదోళన చెందవదు అని భరోసా ఇచ్చారు.

## నేడు భాగవత సప్తాహంలో పాల్గొననున్న తులసిరెడ్డి

**పుట్లూరు, మార్చి 2 ప్రభాతవార్త**

పుట్లూరు మండలం కొండుగారికుంట గ్రామంలోని పట్టాభి రామాలయంలో గత కొన్ని రోజులుగా భాగవత సప్తాహం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మంగళవారం చివరి రోజు కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని భాగవత సప్తాహం మీడియా ఇన్‌చార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి తెలియచేశారు.

## పాత్రికేయులు హెల్మెట్ ధరించి అందరికి ఆదర్శంగా నిలవాలి

**- హెల్మెట్ పంపిణీలో డిఎస్పీ విజయ్‌కుమార్**





విలేకరులకు హెల్మెట్లు పంపిణీ చేస్తున్న డిఎస్పీ

**ఓబుళదేవరచెరువు, మార్చి 2, ప్రభాతవార్త**

పాత్రికేయులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించి అందరికి ఆదర్శంగా నిలవాలని పుట్టపర్తి డిఎస్పీ విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. జనసేన మండల ప్రధాన కార్యదర్శి సతీష్ కొండబోయిన సౌజన్యంతో ఎస్సై మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు హెల్మెట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి డిఎస్పీ విజయ్ కుమార్, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పత్తి చంద్రశేఖర్, నల్లమాడ సిఐ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పీ విజయ్ కుమార్ మాట్లాడుతూ....ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు ఉంటున్న విలేకరులు ద్విచక్ర వాహనాల్లో తిరుగుతూ ప్రజా సమస్యలను వార్త రూపంలో అధికారులకు తెలియపరిచి పరిష్కారానికి చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. వార్తల సేకరణలో భాగంగా నిత్యం ద్విచక్ర వాహనాల్లో తిరుగుతుంటారని ఎవైనా అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ సురక్షితంగా ప్రమాదం నుండి బయట పడేందుకు దోహదం చేస్తుందన్నారు. ఇందులో భాగంగా జనసేన మండల ప్రధాన కార్యదర్శి సతీష్ పాత్రికేయులకు హెల్మెట్‌లను అందించి రోడ్డు నిబంధనలను పాటించడం అందరి బాధ్యత అని గుర్తుచేశారన్నారు. హెల్మెట్ ప్రధాత సతీష్‌ను పాత్రికేయులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువసైన్యం లడ్డూ బాబ్జాన్, జాహీర్, ఆర్షద్, జర్నలిస్టులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూరిబా పాఠశాలను సందర్శించిన అధికారులు



విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**నల్లచెరువు,మార్చి 2, ప్రభాతవార్త**

మండల లోని కస్తూరిబా గాంధీ స్కూల్ నందు మండల అభివృద్ధి అధికారి టీ.అశోక్ రెడ్డి, మండల విద్య అధికారి తిరుపాల్ నాయక్‌లు సోమవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలకు రాష్ట్ర సమగ్ర శిక్ష నుండి సరాఫరా అయిన బెడ్ షీట్‌లును ఒక్కొక్కరికి రెండుచెప్పున అందజేశారు అనంతరం పాఠశాలలో మెనూ ప్రకారం భోజనాన్ని పరిశీలించి, అన్ని సక్రమంగా అందుతున్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బెడ్ షీట్లు పంపిణీ కార్యక్రమంలో ఎస్ ఓ శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు

## హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త రంగులు నింపాలి

**- హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన రామావత్ పరమేష్ నాయక్**

**అనంతపురం రూరల్, మార్చి 02 ప్రభాతవార్త**



రమావత్ పరమేష్ నాయక్

ఈ హోలీ పండుగ అనంతపురం రూరల్ మండలం లోని ప్రజలతో పాటు ప్రజలందరి జీవితాల్లో కొత్త రంగులు నింపాలని రూరల్ మండలము, ఎన్ ఎన్ కుంట గ్రామ వైస్సార్సీపీ ఎస్ టీ సేల్ నాయకులు రమావత్ పరమేష్ నాయక్ ఆకాంక్షించారు. మండలం లోని ప్రజలకు ఆయన హోలీ శుభాకాంక్షలు తెలిపారు. దేశ వ్యాప్తంగా అందరూ జరుపుకునే హోలీ పండుగ అందరి జీవితాల్ని మరింత ఉన్నతంగా మార్చే పండుగ కావాలని కోరుకున్నారు. ఫాల్గుణ మాస పౌర్ణమి రోజు అందరూ ఆనందంగా జరుపుకోవాలన్నారు. వసంత కాలంలో మన ఆరోగ్యం కోసం నిర్వహించుకునే హోలీ పండుగను రసాయనాలు ఉపయోగించి కలుషితం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఆనందంగా స్నేహభావంతో పండుగ చేసుకోవాలన్నారు.

## పంచాయతీ అభివృద్ధి ప్రాణాళికపై శిక్షణ

**- ఎంపీడీవో దివాకర్.**

**అనంతపురం రూరల్, మార్చి 02 ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 4వ తేదీ బుధవారం ఒక్కరోజు పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై మండలంలోని సర్పంచులకు, మండల స్థాయి అధికారులకు ఉదయం 9 గంటలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ శిక్షణా కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ అభివృద్ధి అధికారులు, డిజిటల్ అసిస్టెంట్ లు, కంప్యూటర్ ఆపరేటర్లు తప్పకుండా హాజరు కావాలని, అదేవిధంగా ఈ శిక్షణా కార్యక్రమానికి వచ్చే సభ్యులందరూ వారి ఆధార్ కార్డు జిరాక్స్ ను , ఆధార్ కార్డుకు లింక్ ఉండే ఫోన్ నెంబర్ గల మొబైల్ ను తప్పకుండా తీసుకొని శిక్షణ కార్యక్రమానికి హాజరుకావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివాకర్ తెలియజేశారు.

## చలివేంద్రాల ఏర్పాట్లకు చర్యలు

**అనంతపురం రూరల్, మార్చి 02 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా లో వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించుటకు జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ముఖ్యంగా ప్రజల రద్దీ అధికంగా ఉండే ప్రదేశాలు, ప్రధాన కూడళ్ల జంక్షన్లు, బస్ స్టాండ్లు, మార్కెట్ ప్రాంతాలు, ఆసుపత్రుల సమీప ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని డి పి ఓ నాగరాజు నాయుడు తెలియచేశారు. జిల్లాలోని అన్ని మండలాల ఉప మండల అభివృద్ధి అధికారులు డ్యూటీ ఎంపీడీఓ లు, తమ మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో తగిన చర్యలు తీసుకొని, వెంటనే చలివేంద్రాలు ఏర్పాటు చేయించాలని,ఏర్పాటు చేసే చలివేంద్రాలలో శుద్ధి చేసిన తాగునీరు, నీడ, అవసరమైన పాత్రలు తదితర సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూసుకోవాలని అయన సూచించారు.

## పాలపాటి దీన్నె ఆంజనేయస్వామి ఆలయం మూసివేత

**నల్లచెరువు ఫిబ్రవరి 2 ప్రభాత వార్త**

మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ పాలపాటి దిన్ని ఆంజనేయస్వామి ఆలయాన్ని చంద్రగ్రహణం కారణంగా మంగళవారం మూసి వేస్తున్నట్లు ఆలయ ఈవో నరసింహారాజు సోమవారం ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం ఏడు గంటల నుండి ఆలయం మూసివేసి తిరిగి మళ్లీ బుధవారం ఉదయం 8, గంటలకు ఆలయ ప్రాంగణం శుద్ధి చేసి యధావిధిగా పూజలు నిర్వహిస్తామని భక్తులు గమనించ గలరని తెలిపారు



